REGD. NO. A. 18 — విడి ప్రతి 0-20 న. పై — శుక్రవారం 10-11-61

# జమీన్ రైతు

సంస్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడు

సంపుటి 33 ★ సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి ★ సంచిక 45

## భగ్నమైన కేరళ ఐక్యత

### స్పీకరుగావున్న లీగ్ ప్రతినిధి రాజీనామా

కేరళలో కాంగ్రెస్-ప్రజాసోషలిస్టుపార్టీ-ముస్లింలీగ్ ఐక్యత భగ్నమైనది. ఈ మిశ్రమ వర్గంనుండి విడిపడుటకు ముస్లింలీగ్ నిర్ణయించింది. కేరళ శాసన సభ స్పీకరుగా వున్న తమ ప్రతినిధి మహమ్మద్ కోయాను రాజీనామా యివ్వవలసిందిగా లీగ్ కార్యవర్గం ఆదేశించింది. కోయా శుక్రవారం రాజీనామాయిస్తున్నట్లు ప్రకటించాడు. లీగ్ ప్రజాసోషలిస్టుపార్టీతోగూడా తెగతెంపులు చేసుకుంది.

కేరళ శాసనసభ్యుల సంఖ్య 126. ఇందులో కాంగ్రెస్ 63, ప్రజాసోషలిస్టులు 20, లీగ్ 11. ఇప్పుడు లీగ్ వైదొలగినా మంత్రివర్గ సుస్థిరతకు భంగంలేదు. లీగ్ వైదొలగడం కాంగ్రెస్‌కు మచ్చపోవడంగా సంతోషించదగివుంటుంది.

## ఎలక్షన్ ముచ్చట్లు

- శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డిని కమ్యూనిస్టులు ఏవిధంగానూ బలపరచరట.
- ఏడు శాసనసభ స్థానాలకు, కావలి పార్లమెంటు సీటుకు కమ్యూనిస్టు అభ్యర్థులు
- పది నియోజకవర్గాలకు తక్కువలేకుండా అభ్యర్థుల నిర్ణయానికి స్వతంత్రపార్టీ సన్నాహం
- కాంగ్రెస్ దరఖాస్తుదారుల ఢిల్లీ యాత్ర

స్వతంత్రపార్టీ నాయకుడు శ్రీ బెజవాడ రామచంద్రారెడ్డి ఎవరిబలాన్ని ఆశించి ఎన్నిక రంగంలోకి దిగినారో, ఆ బలం ఏమాత్రం వుండేటట్లులేదు. కమ్యూనిస్టులు కావలి పార్లమెంటుస్థానానికి తమపార్టీ అభ్యర్థిని నిర్ణయించలేదేగాని, రామచంద్రారెడ్డి గారిని మాత్రం బలపరచరాదని స్పష్టమైపోయింది. అసలు కమ్యూనిస్టులకు – స్వతంత్రపార్టీవారికి ఎన్నికలపొత్తే గాదు, ఎన్నిక సర్దుబాట్లు గూడా వుండవలేని తేలిపోయింది.

ఇటీవల ఒక కమ్యూనిస్టు అగ్రనాయకుడు తాము ఏ పరిస్థితుల్లోను రామచంద్రారెడ్డిగారిని బలపరచేదిలేదని చెప్పినట్లు తెలుస్తున్నది. ఆ అగ్రనాయకుడేగాదు, జిల్లాలోని కమ్యూనిస్టునాయకులుగూడా, ఒకవేళ పార్టీ ఆదేశమిచ్చినా, రామచంద్రారెడ్డిగారికి తమ సహకారాన్ని ఏ రూపంలోను యిచ్చేటట్లు లేదనేది వారి వైఖరులు గమనించినవారు చెప్తున్నారు. ఇంతేగాదు, గోపాలరెడ్డిగారి విజయంపట్ల సందేహందేనికి? అనే అభిప్రాయంగూడా కొందరు కమ్యూనిస్టు నాయకులనుండి వెలువడడం ఈ సందర్భములో గమనించదగిన విశేషం.

ఇక రామచంద్రారెడ్డిగారు తమపార్టీ అభ్యర్థులున్న రెండుమూడు నియోజకవర్గాలమీదనే ఆధారపడవలసి వుంటుంది. దానిని బట్టేవారి అభ్యర్థిత్వం ఎంతబలంతో ప్రారంభమవుతుందో వూహించవచ్చు.

శ్రీ రామచంద్రారెడ్డి తన అభ్యర్థిత్వాన్ని బలపరచవలసిందిగా కోరుతూ ఇటీవల ఉత్తరాలు వ్రాయడంలో, ఏనాడో విగతజీవుడైన ఒకవ్యక్తికిగూడా వ్రాశారని ఒక శాసనసభ్యుడు చెప్పారు. దీనినిబట్టే శ్రీ రామచంద్రారెడ్డికి తన నియోజకవర్గంలోని ప్రజలతో ఎంతమాత్రం సన్నిహిత సంబంధంవుండేది తెలుసుకొంటున్నదిలా వారన్నారు. దీనిమీద యే వ్యాఖ్య అనవసరం.

అభ్యుదయ భావాలుగల పార్టీరహితులొకరు, శ్రీ రామచంద్రారెడ్డి నియోజకవర్గంలోని వాతావరణాన్ని గ్రహించి, పోటీ విరమించుకున్నా ఆశ్చర్యంలేదు అన్నారు. కాని దీనిని మేము విశ్వసించలేము.

◆ ◆ ◆

### కమ్యూనిస్టు అభ్యర్థులు

నెల్లూరుజిల్లాలో కమ్యూనిస్టు అభ్యర్థుల నిర్ణయం జరిగింది. ప్రస్తుతం ఏడు శాసనసభ స్థానాలకు, ఒక పార్లమెంటు సీటుకుమాత్రం వీరు అభ్యర్థులను పెట్టారు. బహుశా పార్టీ అభ్యర్థులు యింకేనియోజకవర్గంలోను వుండకపోవచ్చు. అయితే ఇతర నియోజకవర్గాలలో సరియైన స్వతంత్రుడుంటే (స్వతంత్రపార్టీ గాదు) వారిని బలపరచే అవకాశముంటుంది.

కమ్యూనిస్టులు ఇంతతక్కువమంది అభ్యర్థులను నిర్ణయించుటకు కారణం, ఇతరపార్టీలతో సర్దుబాట్లవల్ల గాదు. ఉన్నధనవనరులను, పార్టీ సేవకులను కొద్ది నియోజకవర్గాలమీద కేంద్రీకరించి, గెలుపుకు యత్నించుటకే ఈ విధంగా నిర్ణయించారు. జిల్లా స్వతంత్రపార్టీ-కమ్యూనిస్టులమధ్య ఒప్పందమేదైనావుంటే, దర్శిలో మహానందకు పోటీ పెట్టివుండేవారు కారు. ఉదయగిరికి తొందరపడి అభ్యర్థిని నిర్ణయించివుండేవారు కారు.

నెల్లూరుజిల్లాలో కమ్యూనిస్టు అభ్యర్థులు:-

దర్శి: నుసుం కాశిరెడ్డి

పొదిలి: పాసిబొమ్మ కాశిరెడ్డి

—తరువాయి 7-వ పేజీలో

## ఆంధ్ర అభ్యర్థుల పరిశీలన నవంబరు 28, 29

కేంద్ర కాంగ్రెసు పార్లమెంటరీబోర్డు ఈ నెల 28, 29 తేదులలో ఆంధ్ర కాంగ్రెసు అభ్యర్థుల జాబితాను పరిశీలించి నిర్ణయంచేస్తుంది. ఈ సందర్భములో శ్రీ పట్టాభిరాజు, సంజీవయ్య గారలు మాత్రం ఢిల్లీకిపోతున్నారు. శ్రీ సత్యనారాయణరాజు, బ్రహ్మానందరెడ్డి గారలు పోరట.

రాష్ట్ర ఎన్నికల సంఘ నిర్ణయాలలో పట్టాభిరాజు, సంజీవయ్య అంగీకరించిన వాటిలో తప్ప ఢిల్లీలో ఎలాంటి మార్పు వుండదని తెలుస్తున్నది.

9 తేది సమావేశమైన రాష్ట్ర ఎన్నికల సంఘం 17 తేదికి వాయిదా వేసుకున్నది.

## క్రొత్తస్కేళ్లరద్దు: పదిరూపాయల అదనపు సౌకర్యం

★

### ప్రభుత్వం అంగీకరించినట్లు, ఎన్. జి. ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ శ్రీరాములు ప్రకటన

ఈ నెల 8 తేది నెల్లూరుపట్టణ ఎన్. జి. ఓ. లు, నాల్గవతరగతి వుద్యోగులు, ఉపాధ్యాయసంఘాల యాజమాన్యాన, పురమందిరంలో జరిగిన సభలో, రాష్ట్ర ఎన్.జి.ఓ. ల సంఘాధ్యక్షుడు శ్రీ ఏ. శ్రీరాములు గారు ఉపన్యసిస్తూ, యిటీవల ప్రభుత్వం ప్రకటించిన క్రొత్తజీతాలస్కేళ్ల నిర్ణయంలోని పూర్వాపరాలను వివరించారు. ప్రభుత్వ క్రొత్తస్కేళ్లు ఎన్. జి. ఓ. లకు నిరాశానిస్పృహాలు, గజెటెడ్ ఆఫీసర్లకు అవమానాన్ని కలిగించాయనీ; క్రిందితరగతి ఉద్యోగికి ఉపకారం చేయలేదని; మద్రాసు, ఆంధ్రప్రదేశ్‌ల మధ్య రు. 12 ల తేడావుందనీ; అవకతవకగా జరిగిన జీతాలస్కేళ్లనిర్ణయంవల్ల 70 వేలమందికి ఒకరూపాయమాత్రమే సౌకర్యం లభించిందనీ; 38 వేలమంది రు. 2 లు నష్టపడ్డారనీ; లక్షమంది ఉద్యోగులకు దమ్మిడీసౌకర్యం లభించలేదనీ; గజెటెడ్ ఆఫీసర్లలోగూడ చాలమందికి నష్టంజరిగిందనీ, ఉదాహరణకు- నిత్యం పూజింపబడే డిప్యూటీ కలెక్టర్లు, డిప్యూటీ రిజిస్ట్రార్లు తమ పూర్తిస్కేలును చేరుటకు 16 సంవత్సరాలు శ్రమపడవలసివుండగా, సెక్రెటేరియట్ సర్వీసులో కొలది రెండుమూడు సంవత్సరాలు మాత్రమే సర్వీసుగలవారు అసిస్టెంట్ సెక్రెటరీలుగా పదవులనందుకొంటున్నారనీ, టరీ రు. 500 ల స్కేలుతో ప్రారంభించి, ఆరేండ్లలో రు. 900 ల స్కేలుకు చేరడం

—తరువాయి 7-వ పేజీలో

గ్రాము : భారత్.  టెలిఫోన్ : 44.

కమ్మని కాఫీకి - సువాసన వక్కపొడికి

రెడ్డీస్ కాఫీపొడి

భారత్ వక్కపొడి

పేరు, ప్రఖ్యాతి పొందినవి.

—: విక్రేతలు :—

పి. కోటారెడ్డి, బి. తిరుపతిరెడ్డి కంపెనీ,

ట్రంకురోడ్డు — కావలి.

# ఎలక్షన్ సన్నాహాలు

* * * పరిశీలకుడు * * *

★ మూడురోజులముందే బ్యాలెట్ యుద్ధప్రారంభం
★ స్వతంత్ర పార్టీప్రణాళికలోని సౌభాగ్యం-ఎవరికి?
★ ఆంధ్రలో కమ్యూనిస్టుపార్టీ అభ్యర్థుల నిర్ణయం

## ఎలక్షన్ కార్యక్రమం

వచ్చే జనరల్ ఎన్నికల నామినేషన్లు, పోలింగ్, ఎన్నికల ఫలితాల కార్యక్రమాన్ని ఎలక్షన్ కమిషన్ రూపొందించి ఇది ప్రకటన చేసింది. ఇండియా తృతీయ బాలెట్ యుద్ధం మొదట అనుకున్న దానికంటె మూడురోజులు ముందుగా ప్రారంభమౌతుంది.

వివిధ రాజకీయపక్షాల ప్రతినిధులతో చర్చించినతరువాత, పోలింగు ఫిబ్రవరి 22 వ తేదిన ప్రారంభమై, ఫిబ్రవరి 26 తో ముగియ గలదని ఎలక్షన్ కమిషన్ పూర్వం ప్రకటించి వుండినది. తరిపాలనా సౌలభ్యందృష్ట్యా, పై కార్యక్రమాన్ని మార్పుచేసి మూడురోజులు ముందుగానే-ఫిబ్రవరి 19 వ తేదినే పోలింగ్ ప్రారంభమై 25 వ తేదివరకు కొనసాగుతుం దని ఎలక్షన్ కమిషన్ ప్రకటించింది.

కేరళ, పంజాబులలోతప్ప మిగిలిన రాష్ట్రాలన్నింటిలో ఫిబ్రవరి 19 నుండి 25 మధ్య తేదులలో పోలింగు జరుగుతుంది. కేరళ పంజాబులలో ఫిబ్రవరి 24 పోలింగ్ తేదిగా నిర్ణయించారు.

కేరళ పంజాబు రాష్ట్రాలలో నామినేషన్ల స్వీకరణకు జనవరి 27, పరిశీలనకు 29, ఉపసంహరణలకు ఫిబ్రవరి 1 ఆఖరు తేదీలుగా నిర్ణయించారు.

కేరళ పంజాబులుమినహా మిగతా రాష్ట్రాలలో నామినేషన్ల స్వీకరణకు జనవరి 20, నామినేషన్ల పరిశీలనకు జనవరి 22, ఉపసంహరణకు జనవరి 25 ఆఖరు తేదీలుగా నిర్ణయించారు.

అసెంబ్లీ ఎన్నికలఫలితాలు మార్చి 2 తేదికల్లా వెలువడుతాయి. పార్లమెంటుసీట్ల ఎన్నికలు పూర్తికావడానికి మార్చి 31 వ తేదిని గడువుగా ఏర్పాటుచేశారు.

హిమాచలప్రదేశ్‌లోని, పంజాబులోని హిమాలయప్రాంత నియోజకవర్గాలు ఏడింటిలో పోలింగ్ ఏప్రిల్ నెలాఖరున జరుగుతుంది. వీటి ఎన్నికలఫలితాలు మేనెల 3 తేదిలోగా ప్రకటితమౌతాయట.

## స్వతంత్రపార్టీ ప్రణాళిక


స్వతంత్రపార్టీకూడ తమ ఎన్నికల ప్రణాళిక ముసాయిదాను ప్రకటించింది. నవంబరు 24 వ తేదిన ఆగ్రాలోజరిగే పార్టీ జాతీయ మహాసభ దీనిని చర్చిస్తుంది. ఈ ఎన్నికల ప్రణాళికలో ఏడు శీల మాటలున్నవి. పత్రికలు, ప్రజలు, వివిధ రాజకీయపక్షాలు దీనిపై ప్రజాస్వామికంగా చర్చించడానికి అవకాశమిచ్చేందుకు ఈ ప్రణాళికను ముందుగా విడుదలచేస్తున్నట్లు పార్టీ కార్యదర్శి శ్రీ యం. ఆర్. మసానీ చెప్పారు.

శ్రీముఖదేశభక్తుడు శ్రీ రాజాజీ నాయకత్వాన స్వతంత్రపార్టీ దేశంలో మొట్ట మొదటిసారిగా విస్పష్టమైన ప్రత్యామ్నాయ ప్రభుత్వవిధానంలో ప్రజలు కోరినప్పుడు ప్రభుత్వ బాధ్యతలను స్వీకరించగలవిధంగా ప్రతిపక్షంగా నిలువగలదనీ; తమ పార్టీ విస్తృత ప్రాతిపదికతో ఎనిమిదిరాష్ట్రాలలో—పంజాబ్, ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, గుజరాత్, మద్రాసు, ఆంధ్ర, మైసూర్‌లలో ఎన్నికలకు దిగుతున్నదనీ; ఈ ఎనిమిదిరాష్ట్రాలలో కనీసం బీహార్, రాజస్థాన్‌లలో కాంగ్రెస్‌కు మెజారిటీరాదని, అది యితరులతో పొత్తు పెట్టుకోవలసివస్తుందని శ్రీ మసానీ అన్నారు.

ఇతర ప్రతిపక్షాలతో స్వతంత్రపార్టీ ఎన్నికలపొత్తు పెట్టుకోదలచలేదని, కాని వస్తు బాట్లువుండే అవకాశం లేకపోలేదనీ; ప్రతి పార్లమెంటు, అసెంబ్లీస్థానంలో పోటీచేయ దలుగాకుండా, మంచి విజయావకాశాలున్న స్థానాలలోనే పోటీపెట్టదలచుకున్నట్లు శ్రీ మసానీ వెల్లడించారు.

స్వతంత్రపార్టీ ఎన్నికల ప్రణాళికకు "స్వేచ్ఛద్వారా సౌభాగ్యం" అనే పేరు పెట్టబడింది. బలమైన, నిరంతర జాగరూకత గల ప్రతిపక్షంలేకపోవడమే గత 15 ఏండ్లలో కాంగ్రెస్‌పార్టీ పతనానికి కారణమనీ; సోష

—కొరవ 10-వ పేజీలో




స్టాలిన్‌చే నిహతులైన రష్యా కమ్యూనిస్టు నాయకులకు స్మృతి చిహ్నాలు నెలకొల్పగలనన్నాడు కృషోవ్!

# భారతదేశపు ఈ గొప్పప్రయోగం విఫలమైతే యావదాసియా చైనావంక చూడకతప్పదు!

ప్రధాని శ్రీ నెహ్రూ అనుసరిస్తున్న పంచవర్ష ప్రణాళికల విధాన విశిష్టతను గూర్చి మనకంటే విదేశాలే ఎక్కువగా గుర్తించినవి. ఒక్క భారతదేశాభ్యున్నతికేగాక, యావదాసియాలో వాటి ప్రభావము, ప్రాధాన్యత ఎంత ఎక్కువో విదేశపత్రికలు వెలిబుచ్చిన అభిప్రాయాలు గమనిస్తే తెలుస్తుంది. కొన్నిపత్రికల అభిప్రాయ సారాంశాలను దిగువ యిస్తున్నాము. —సం. జ. రై.

## "న్యూయార్కు టైమ్సు" [అమెరికా]

ఈ పత్రిక "ఇండియాలో దారిద్ర్యం" అనే శీర్షికలో భారతప్రభుత్వం చేపట్టిన తృతీయ ప్రణాళికపై వ్యాఖ్యానిస్తూ భారతప్రజలు దారిద్ర్యంతో కుమిలిపోతున్నారనీ, ప్రపంచంలోని అసంతృప్తికిదే కారణమని చెబుతూ, భారతదేశంలో నెహ్రూప్రభుత్వం ప్రథమ, ద్వితీయ పంచవర్ష ప్రణాళికల ద్వారా ఆశ్చర్యకరమైన అభివృద్ధిని సాధించిందనీ; నూటికి మూడువంతుల సాంవత్సరిక ఆర్థికాభివృద్ధి చాల సంతృప్తికరమనీ; కమ్యూనిజానికి వ్యతిరేకంగా, ప్రణాళికలద్వారా యిండియా సాగిస్తున్న పోరాటానికి పాశ్చాత్య రాజ్యాలు, పెద్దపెద్ద బుణాలొసగి సహాయపడవలసిన అవసరమెంతైనా కలదని వ్రాసింది. ఇప్పటికి యిండియా సాధించిన ఫలితాలు గణనీయమైనవని వెలిబుచ్చింది.

ఆపత్రిక ఇంకా ఇట్లా వ్యాఖ్యానించింది: "పాశ్చాత్యం, పైకి కేటబుట్టబడిదారీ విధానం సమన్వయం గావించబడిన నెహ్రూ ప్రభుత్వ అభ్యుదయవిధానం ఒక వినూత్న

## పంచవర్ష ప్రణాళికకు విదేశ పత్రికల ప్రశంసలు; హెచ్చరికలు

ప్రయోగం. దీని ఫలితం ఆగ్నేయాసియా భావికి చాల ప్రాముఖ్యమైనది. చైనాలో కొనసాగుతున్న ప్రయోగానికితోడు, నెహ్రూ ప్రభుత్వ యాంత్రిక ప్రయోగంకూడ విజయవంతమైతే, ప్రపంచంలో దారిద్ర్యాన్ని అనుభవిస్తున్న రాజ్యాలకు మార్క్సిజమ్ ఒక్కటే మార్గదర్శకంకాదని రుజువవుతుంది. ఇది ఇండియాలో అపజయంపొందితే, మిశ్రమ ఆర్థికవ్యవస్థ, ఆ దేశంలోనేగాక దారిద్ర్య నత్వరవిముక్తికి కమ్యూనిజంవైపు దృక్కులు సారిస్తున్న ఆగ్నేయాసియాలోను, ఆఫ్రికా, దక్షిణ అమెరికా ఖండాలలోకూడ దాని ప్రభావం ప్రసరించకతప్పదు."

## "సిడ్నీ మార్నింగ్ హెరాల్డు" [ఆస్ట్రేలియా]

తన పరిశ్రమవల్లయిండియా, దాని ఆదర్శం వల్ల ఆసియాఖండము కాపాడబడగలవా లేదా వచ్చే ఐదేండ్లు నిర్ణయిస్తాయి, ఇండియా తృతీయప్రణాళిక ఆదేశానికి సంబంధించినది కాదు. ఆ ప్రణాళిక అపజయంపొందితే, భారతదేశానికి విపత్తువచ్చినట్టే. ఆసియా ఖండంలో ప్రజాస్వామ్య ప్రయోగం, స్వేచ్ఛా సమాజం (ఫ్రీ సొసైటీ) అపజయానికి చేరుకొనవచ్చును.

ఆసియాలోని వెనుకబడిన దేశాలన్ని ఇండియాకు తమకూ సమానంగావుండే ముఖ్య సమస్యలన్నీ స్వేచ్ఛావిధానంలో అభివృద్ధి సాధించుట ద్వారా పరిష్కరించబడగలవా లేదా, చైనా అనుసరిస్తున్న మార్గమే గత్యంతరమా అని నిరీక్షిస్తున్నవి. భారతదేశంలోని యీ గొప్పప్రయోగం విఫలమైతే, ఆసియా రాజ్యాలు గత్యంతరంలేక చైనా వైపుకు చూడకతప్పదు.

అందువల్లనే ఇండియా కృషి విఫలం గాకుండా చూడవలసినబాధ్యత, స్వప్రయోజనదృష్ట్యా, నైతికంగాను పశ్చిమరాజ్యాల మీద యెంతోవుందని, ఆసియాలో ప్రజాస్వామ్య పరిరక్షణలో ఆస్ట్రేలియా ఆసక్తి దృష్ట్యా, కొలంబోపథకంద్వారా ఆ దేశం చేస్తున్న సహాయం చాలదని ఆ పత్రిక వెలిబుచ్చింది.

—కొరవ 10-వ పేజీలో.

పంటలకు పట్టే చీడలు-తెగుళ్లను
అమోఘముగా - మితవ్యయంతో సులభముగా నివారించుటకు
MICO
మైకోవారి చీడల-తెగుళ్ల మందులను వాడండి
డి. డి. టి., బి. హెచ్. సి., లిండేన్, ఎండ్రిన్, క్లోర్‌డేన్, హెప్టాక్లర్, మలాథియన్, థయోడాన్, రాగి, మిశ్రమలు, గంధకములకు
సంబంధించిన వివర ప్రయోగాలకు యీ క్రిందివారితో సంప్రతించండి
ది మైసూర్ ఇన్‌సెక్టిసైడ్సు కంపెనీ,
31-ఏ. నార్తుబీచ్‌రోడ్డు — మద్రాసు-1.

